RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 01 పేజీలు: 12 సోమవారం 09 జూన్ 2025

## లిఖితపూర్వకంగా కోరితే స్పందిస్తాం



మన సాక్షి గొంతుక డెస్క్ మహారాష్ట్ర ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందంటూ లోక్‌సభ విపక్ష నేత, ఎంపీ రాహుల్ గాంధీ సామాజిక మాధ్యమాల్లో చేసిన ఆరోపణలపై ఎన్నికల కమిషన్ స్పందించింది. లిఖిత పూర్వకంగా ఆయన ఫిర్యాదు చేస్తేనే ఎన్నికల కమిషన్ స్పందించగదలని కమిషన్ వర్గాలు ఆదివారం నాడు తెలిపాయి. ఎన్నికల అనంతరం మేలో ఆరు జాతీయ పార్టీలతో వేర్వేరుగా ఎన్నికల కమిషన్ సమావేశాలు జరిపిందని, షెడ్యూల్ ప్రకారం మే 15న కాంగ్రెస్ పార్టీతో సమావేశం ఉండగా ఆ సమావేశాన్ని కాంగ్రెస్ రద్దు చేసుకున్నట్టు వివరించాయి.

## 2026లో తమిళనాడులో ఎన్డీఏ ప్రభుత్వం



మన సాక్షి గొంతుక డెస్క్ ఏడాది తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షాచెప్పారుడీఎంకే అవినీతి పాలన తమిళనాడులోని పేదలు, మహిళలు, పిల్లలను ప్రభావితం చేసిందని ఆరోపించారు. ఎంకే స్టాలిన్ నేతృత్వంలోని ద్రవిడ పార్టీ ప్రభుత్వాన్ని ఈ సారి అధికారానికి దూరం చేయాలని పార్టీ సభ్యులను కోరారు.

# నా స్కూల్ బీజేపీ,కాలేజీ టీడీపీ, ఉద్యోగం కాంగ్రెస్

మన సాక్షి గొంతుక డెస్క్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'నా స్కూల్ బీజేపీ. కాలేజీ టీడీపీ.. ఉద్యోగం కాంగ్రెస్‌లో' అంటూ.. వ్యాఖ్యానించారు. దత్తాత్రేయ, కిషన్ రెడ్డి కుటుంబాలతో చాలా సన్నిహిత సంబంధాలు ఉన్నాయని సీఎం చెప్పుకొచ్చారు. "నా స్కూల్ చదువు బీజేపీలో, కాలేజీ చదువు టీడీపీలో.. ఉద్యోగం రాహుల్ గాంధీ వద్ద చేస్తున్నా" అని వ్యాఖ్యానించారు. ఇతర పార్టీల నాయకులో సన్నిహిత సంబంధాలు ఉండడం తప్పుకాదన్న రేవంత్ రెడ్డి.. వాటిని దాచుకోవాల్సిన అవసరం లేదన్నారు. దత్తా త్రేయ రాజకీయ విధానాలు.. ఆయన అవలంబించే తీరు.. వంటివి ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి దాయకమని పేర్కొన్నారు. జంటనగరాల్లో కష్టం వస్తే ప్రజలకు గుర్తుకు వచ్చే నాయకులు పీజేఆర్, దత్తాత్రేయ అని అలా ప్రజలతో మమేకం అయిపోయారని చెప్పుకొచ్చారు.





## సర్వదర్శనం టోకెన్ల కోసం భక్తుల అవస్థలు

మన సాక్షి గొంతుక డెస్క్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారిని సమయ నిర్దేశిత సర్వదర్శనం క్యూలైన్‌లో వెళ్లి దర్శించుకునేలా తితిదే అందిస్తున్న టోకెన్లు పొందేందుకు భక్తులకు చాంతాడంత క్యూలైన్లు తప్పడం లేదు. తితిదే ఈ టోకెన్లను తిరుపతిలోని విష్ణునివాసం, శ్రీనివాసం, భూదేవి కాంప్లెక్స్‌లలో ప్రత్యేక కౌంటర్ల ద్వారా జారీచేస్తోంది. భూదేవి కాంప్లెక్స్ కౌంటర్ వద్ద శాశ్వత షెడ్ల క్యూలైన్లోకి వెళ్లడానికి భక్తులు శనివారం ఉదయం 11 గంటల నుంచే ఎండలో నిరీక్షించారు. మధ్యాహ్నం 12.30కి సిబ్బంది గేట్లు తీయగా, భక్తులంతా ఒక్కసారిగా లోపలికి చొచ్చుకెళ్లడంతో తోపులాట జరిగింది. చిన్నారులు, వృద్ధులు అల్లాడిపోయారు.

# ఇది మన.. నారీ శక్తి.!

మన సాక్షి గొంతుక డెస్క్ 11 సంవత్సరాలుగా.. దేశంలో మహిళల హోదా, సాధికారతను దగ్గర నుంచి చూసింది. 2014లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వంలో మొదలైన ఈ సంక్షేమ చర్యలు..ఇప్పుడు యావత్ దేశమంతా ఉద్యమంగా, దేశాభివృద్ధి ప్రయాణంలో మహిళలను కేంద్రబిందువుగా ఉంచే విప్లవంగా మారింది. ఈ విధానం మహిళా అభివృద్ధి నుంచి మహిళా నేతృత్వంలోని అభివృద్ధిగా మారింది. మహిళలను లబ్ధిదారులుగా మాత్రమే కాకుండా, నాయకులుగా, ఆవిష్కర్తలుగా, నిర్ణయాధికారులుగా సాధికారత కల్పిస్తోంది. ఇదిలా ఉంటే మహిళా సాధికారతపై ప్రధాని మోదీ తాజాగా ట్వీట్ చేశారు.



## జగన్ క్షమాపణలు చెప్పాలి...

# స్పందించిన సీఎం చంద్రబాబు



మన సాక్షి గొంతుక డెస్క్ సాక్షి మీడియాలో రాజధాని అమరావతిలోని ఆడబిడ్డలను అవమానించిన వారిని ఉపేక్షించేది లేదని రాష్ట్ర ఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాజధాని అమరావతిలోని మహిళలపై సాక్షి మీడియాలో ప్రసారమైన అనుచిత వ్యాఖ్యలపై సీఎం చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై అత్యంత కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఆదివారం రాజధాని అమరావతిలో సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. రాజకీయ కక్షతో మహిళలపై నిస్సిగ్గుగా మాట్లాడారని మండిపడ్డారు. మన తల్లులు, చెల్లెళ్లపై చేసిన వ్యాఖ్యలు క్షమించరాని నేరమన్నారు. రాజకీయ, మీడియా ముసుగులో వికృత పోకడలు పోతున్నారంటూ వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి వికృత పోకడలను తీవ్రంగా ఖండిస్తున్నాని ఆయన పేర్కొన్నారు. స్త్రీ జాతికి వైఎస్ జగన్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ వ్యాఖ్యలను వైఎస్ జగన్ ఇప్పటికీ ఖండించక పోవడం విచారకరమని తెలిపారు. రాజధానిపై విషం చిమ్మే కుట్రలో భాగమే ఇలాంటి వ్యాఖ్యలని సీఎం చంద్రబాబు వివరించారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## కొత్త మంత్రులకు శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 8 హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రంలో నూతన మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న ఎమ్మెల్యేలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. వివేక్ వెంకటస్వామి అడ్లూరి లక్ష్మణ్ వాకిటి శ్రీహరికి ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. ఇక అసెంబ్లీ శాసనా సభాపతి డిప్యూటీ స్పీకర్ గా రామచంద్రనాయక్ కు అవకాశం ఇవ్వనున్నారు. మంత్రి పదవి పై ఆశలు పెట్టుకున్న పలువురు నేతలకు నిరాశ ఎదురైంది. పదవి ఆశించిన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సుదర్శన్ రెడ్డి మల్ రెడ్డి రంగారెడ్డి వంటి నేతలు బంగాపాటుకు గురయ్యారు. అటు ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్ విజయశాంతి తదితర పేర్లు వినిపించిన వారికి చోటు దగ్గక పోవడం వల్ల నిస్పృహకు లోనయ్యారు. ఈ నేతలకు మరి కొంతకాలం ఎదురుచూపులు తప్పవని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## మృగశిర కార్తె చేపల మార్కెట్ కు పోటెత్తిన జనం..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 8 హైదరాబాద్ చేపలు తినడం ఆరోగ్య సూత్రం అయినప్పటికీ ప్రజలు సాంప్రదాయంగా మృగశిర కార్తె రోజు చేపలు తినడం సాంప్రదాయంగా భావిస్తుంటారు ఇదే నేపద్యంలో హైదరాబాదులోని రాంనగర్ ఫతేనగర్ బోయిన్ పల్లి చేపల మార్కెట్ కు జనాలు పోటెత్తారు. అడుగు తీసి అడుగు వేయలేనంత రద్దీ నెలకొంది. చేపల క్లీనింగ్ కటింగ్ లకు గంటన్నర సమయం పడుతుంది అంటే ప్రజలు ఎంత మేర చేపల మార్కెట్కు క్యూ కట్టారు అనేది అర్థం చేసుకోవచ్చు. నగరవ్యాప్తంగా ఫిష్ స్టాల్ వద్ద రద్దీ భారీగా నెలకొంది లైవ్ ఫిష్ కేజీ 250 విక్రయించారు.

## మాగంటి గోపీనాథ్ మృతి బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు.. కేటీఆర్..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 8 హైదరాబాద్ ఆదివారం తెల్లవారుజామున మాగంటి గోపీనాథ్ మృతి చెందారని వార్త తెలిసిన వెంటనే మాజీ మంత్రి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గచ్చిబౌలి ఏఐజి హాస్పిటల్ కు చేరుకున్నారు. మాగంటి గోపీనాథ్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన కుటుంబానికి పార్టీ తరపున పూర్తి మద్దతు ఉంటుందని కేటీఆర్ భరోసా ఇచ్చారు. మాగంటి మృతి బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని కేటీఆర్ మీడియాకు తెలిపారు. కాగా గచ్చిబౌలి ఏఐజి హాస్పిటల్ నుండి ప్రత్యేక అంబులెన్స్ లో మాగంటి గోపీనాథ్ భౌతిక కాయం ఆయన నివాసానికి తరలించారు. ఆయన ఇంటి వద్ద విషాదఛాయలు అల్లుముకున్నాయి. కుటుంబ సభ్యులు పార్టీ అభిమానులు పార్టీ నాయకులు కార్యకర్తలు శోకసంద్రంలో మునిగిపోయారు. మాగంటి గోపీనాథ్ మృతి పై పలువురు నేతలు సంతాపం ప్రకటించారు.




## మాగంటి గోపీనాథ్ మరణం పార్టీ కి తీరని లోటు..

### కేటీఆర్ సేన రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్.. జి విజయ్ కుమార్...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 8 హైదరాబాద్ మాగంటి గోపీనాథ్ మరణం పార్టీకి తీరని లోటు అని కేటీఆర్ సేన రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ జి విజయ్ కుమార్ అన్నారు.పార్టీ సీనియర్ నేత జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణం పట్ల బిఆర్ఎస్ పార్టీ జి విజయ్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి మరణానికి చింతిస్తూ తన సంతాపాన్ని ప్రకటించారు. వారి మరణం పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.ఎంతో కష్టపడి రాజకీయాల్లో అంచలంచెలుగా ఎదిగిన మాగంటి గోపీనాథ్ ఎంతో సౌమ్యుడుగా ప్రజానేతగా పేరు సంపాదించారని తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, హైదరాబాద్ నగర సీనియర్ రాజకీయ నాయకుడిగా మాగంటి తనదైన స్థానాన్ని సంపాదించుకున్నారని జి విజయ్ కుమార్ మాగంటి జ్ఞాపకాలను స్మరించుకున్నారు.మాగంటి గోపీనాథ్ మరణంతో శోకతప్తులైన కుటుంబ సభ్యులు, మిత్రులు, అభిమానులకు జి విజయ్ కుమార్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## చార్జింగ్ పెట్టి ఫోన్ మాట్లాడుతుండగా పేలిన ఫోన్ యువకుడు మృతి...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 8 హైదరాబాద్ మేడ్చల్ జిల్లా జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని రింగు బస్తీలో విషాదం చోటుచేసుకుంది. సాయి 27 వయసుగల యువకుడు తన ఇంట్లో ఫోన్ చార్జింగ్ పెట్టి ఫోన్ మాట్లాడుతుండగా ఒకసారిగా ఫోన్ పేలింది. దీంతో తీవ్ర గాయాలైన అతను అక్కడికక్కడే మృతి చెందారు. అదే సమయంలో ఇల్లు మొత్తం షార్ట్ సర్క్యూట్ కావడంతో అతడు ఉన్న రూమ్ మొత్తం మంటలు వ్యాపించి సాయి మంటల్లో కాలి పోయి మృతి చెందారు. ఇంట్లో ఎవరు లేని సమయంలో ఈ సంఘటన జరిగింది. స్థానికుల సమాచారంతో జగద్గిరిగుట్ట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వెంకటేశ్వర బాయ్స్ హాస్టల్ పూజ కార్యక్రమంలో హాజరైన బి.యస్.కేశవ్



గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 8 (మన సాక్షి గొంతుక)గద్వాల జిల్లా కేంద్రంలోని లింగం బాయ్ కాలనీ నందు మాజీ కౌన్సిలర్ నరహరి శ్రీనివాసులు స్వగృహం నందు వెంకటేశ్వర బాయ్స్ హాస్టల్ పూజ కార్యక్రమంలో బి.యస్.కేశవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నరహరి బ్రదర్స్ కేశవన్న కీ శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ నాగిరెడ్డి, నరహరి బ్రదర్స్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మనోజ్ తదితరులు ఉన్నారు.



## నూతన మంత్రివర్యులుగా భాద్యతలు స్వీకరిస్తున్న వాకిటి శ్రీహరి అన్న కి శుభాకాంక్షలు తెలిపిన.


గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 8. (మన సాక్షి గొంతుక)జెడ్పి మాజీ చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో ఉమ్మడి పాలమూరు ముద్దుబిడ్డ మక్తల్ ఎమ్మెల్యే నూతన మంత్రివర్యులుగా భాద్యతలు స్వీకరిస్తున్న వాకిటి శ్రీహరి అన్న కి జెడ్పి మాజీ చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ. హృదయ పూర్వక శు భాకాంక్షలు తెలియజేశారు

## వాకిటి శ్రీహరి అన్న నా హృదయపూర్వక అభినందనలు



గద్వాల జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 8 ,(మన సాక్షి గొంతుక)మరియు శుభాకాంక్షలు తెలిపిన గద్వాల ముదిరాజ్ సంఘం జాయింట్ సెక్రెటరీ మరియు గద్వాల జిల్లా రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షుడుఇది మీ నిబద్ధతకు, కృషికి లభించిన గొప్ప గుర్తింపు.ఈ నూతన బాధ్యతను మీరు సమర్థవంతంగా నిర్వహించి, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి మరింతగా తోడ్పడతారని ఆశిస్తున్నాను. ప్రజలకు మెరుగైన సేవలను అందించడానికి, వారి ఆకాంక్షలను నెరవేర్చడానికి ఇది మీకు ఒక అద్భుతమైన అవకాశం.మీరు చేపట్టే ప్రతి ప్రయత్నంలోనూ విజయం వరించాలని ప్రజాసేవలో మీరు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటు, భవిష్యత్తులో మీరు మరిన్ని పదవులు చేపట్టాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను కొత్తపల్లి ఆంజనేయులు (అంజి)తెలుగు ముదిరాజ్ సంఘం జాయింట్ సెక్రెటరీ, మరియు గద్వాల జిల్లా రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ సంఘం అధ్యక్షుడు

## కాంగ్రెస్ పార్టీలో చేరిన పెబ్బేరు %దీ=ూ% పార్టీ శ్రేణులు




గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 8 (మన సాక్షి గొంతుక)పెబ్బేరు పట్టణం 1వ వార్డుకు చెందిన దాదాపు 30మంది పార్టీ శ్రేణులు, మహిళలు బుధవారం కాంగ్రెస్ నాయకులు గంధం ఉత్తంకుమార్ గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వీరికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి తన నివాసం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ మహిళాభివృద్ధికి, నిరుపేదల అభ్యున్నతికి పాటుపడి ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులమై నేడు పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు కార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు పట్టణ అధ్యక్షులు వెంకట్రాములు, నాయకులు గంధం రాజశేఖర్, దయాకర్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, సురేందర్ గౌడ్, పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు



## వెంకటేశ్వర బాయ్స్ హాస్టల్లో ను ప్రారంభించిన ఎమ్మెల్యే

గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 8 ,,(మన సాక్షి గొంతుక) గద్వాల జిల్లా కేంద్రంలోని లింగం బాయ్ కాలనీ నందు మాజీ కౌన్సిలర్ నరహరి శ్రీనివాసులు స్వగృహం నందు శ్రీ వెంకటేశ్వర బాయ్స్ హాస్టల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగాఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు.వెంకటేశ్వర బాయ్స్ హాస్టల్ ను ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది.హాస్టల్ లో రూమ్స్ ను సౌకర్యాలను పరిశీలించిన ఎమ్మెల్యే హాస్టల్ ఓనర్ నరహరి శ్రీనివాసులు ఎమ్మెల్యే కి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ శ్రీధర్ గౌడ్, మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, జిల్లా సీనియర్ నేత జి. వేణుగోపాల, శేషం పల్లి నర్సింహులు, మాజీ కౌన్సిలర్స్ నాగిరెడ్డి, రిజ్వాన్, ఆలయం కమిటీ డైరెక్టర్ వెంకటేష్, నాయకులు ఆలూరు రామయ్య శెట్టి, గోవిందు ధర్మ నాయుడు రామాంజనేయులు, గాంధీ వీరేష్, పరశురాముడు, %ఎన% ప్రవీణ్, మోహన్ యాదవ్,మౌలాలి ప్రదీప్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాత అలవాట్లు పక్కకెట్టి పనిచేయండి అందరికీ అండగా ఉంటా



గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 8 (మన సాక్షి గొంతుక)ఆపదలో ఆప్తుడిగా వస్తా 100 రోజుల అవగాహన కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి వనపర్తి మున్సిపాలిటీలో పనిచేసే అధికారులు సిబ్బంది అందరూ వారి వారి పాతా అలవాట్లను పక్కకు పెట్టి పట్టణాభివృద్ధి కోసం పని చేయాలని మీకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న అండగా ఉంటానని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు బుధవారం వనపర్తి మునిసిపాలిటీలో నిర్వహించిన 100 రోజుల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు వార్డు అధికారులుగా, మెప్మా ఆర్పీలుగా, జవాన్లుగా, మీరు నిరంతరం వనపర్తి పట్టణ ప్రజలకు అందించే సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే వారిని అభినందించారు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి ప్రత్యేక దృష్టి వనపర్తి జిల్లా కేంద్రం పై ఉందని త్వరితగతిన అభివృద్ధి చెందే వనపర్తి పట్టణాభివృద్ధిలో మీరందరూ భాగస్వాములు కావాలన్నారు గతంలో మీరు ఎలా పనిచేశారన్నది పక్కకు పెడితే నేటి నుంచి నిబద్ధతతో పనిచేయాలని, విధి నిర్వహణలో మీ దృష్టికి వచ్చే పొరపాట్లను నివృత్తి చేస్తూ, సమస్యలను పరిష్కరిస్తూ, ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించాలని ఆయన సూచించారు ముఖ్యంగా ఓటర్ లిస్ట్ పై ప్రత్యేక దృష్టి సారించి నిజమైన పట్టణ ఓటర్లను గుర్తించి, డబల్ ఎంట్రీలు ఉన్న వాటిని తొలగించాలని ఆయన సూచించారు పని విషయంలో నిర్లక్ష్యం వహించరాదన్నారు కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మధుసూదన్ రెడ్డి మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 8 (మన సాక్షి గొంతుక)వనపర్తి జిల్లా కేంద్రంలో మాలగుట్ట 6 వ వార్డు కు చెందిన చాకలి గొడుగు సంతోషమ్మ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘా రెడ్డి వనపర్తి పట్టణంలో మాలగుట్ట 6వ వార్డుకు చెందిన చాకలి గొడుగు సంతోషమ్మ క్యాన్సర్ వ్యాధితో మరణించడం జరిగింది స్థానిక నాయకులు యూత్ కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ నందిమల్ల చంద్రమౌళి వనపర్తి %మీూా% తూడి మేఘారెడ్డి కి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య జి జె శ్రీనివాసులు మాజీ కౌన్సిలర్ రవి యాదవ్ నక్క రాములు విభూతి నారాయణ ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ యువజన కాంగ్రెస్ నాయకులు గోకం భాస్కర్ నందిమల్ల నిఖిల్ చంద్ర శివ అందరు కలిసి మరణించిన చాకలి గొడుగు సంతోషమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది




ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలన కాలం లో చేసి నటువంటి కార్యక్రమాలను మరియు విజయాలను గుర్తు చేసుకుంటూ వనపర్తి నియోజకవర్గం లో జిల్లా అధ్యక్షులు దుప్పల్లి నారాయణ ఆధ్వర్యంలో కార్యశాల నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకులు తల్లోజు ఆచారి రావడం జరిగింది ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు జిల్లా నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




ఖిల్లా ఘనపూర్ మండల్ జూన్8( మన సాక్షి గొంతుక):

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
# మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 08 జూన్ 2025

### ఎన్ పి ఆర్డి ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షుడు
## పర్స ఆంజనేయులు...



ఖిల్లా ఘనాపూర్ మండల్ జూన్ 8( మన సాక్షి గొంతుక):తెలంగాణలో ఉన్న దివ్యాంగులకు ప్రభుత్వం 40% పైగా ఉన్న దివ్యాంగులకు వైకల్యం ఉన్న దివ్యాంగులకు ప్రభుత్వం ముఖ్యంగా ఆర్థోపెడిక్ వారికి చేతులు పని చేస్తే మూడు చక్రాల స్కూటీ కి అప్లై చేయవచ్చును దీనికి స్టడీ ఇంటర్ కంప్లీట్ అయి ఉండాలి మామూలుగా స్టడీ లేని వ్యక్తులు అనగా పదవ తరగతి లోపల చదువుకున్న వికలాంగులు త్రిచక్ర బ్యాటరీ ట్రై సైకిల్ కీ అప్లై చేసుకోండి అలాగే క్వాలిఫయర్స్ గురించి గానీ ఇతర వినికిడి వస్తువుల గురించి గానీ మరియు మస్కులర్ డిస్ట్రోఫీ తో బాధపడుతున్న వ్యక్తులకు గాని బ్యాటరీతో నడిచే వీల్ చైర్స్ అప్లై చేసుకోవాలి బ్లైండ్ వాళ్లకి సంబంధించిన ఉపకరణాలు కూడా అప్లై చేసుకోవాల్సిందిగా కోరుతు న్నాం ఇది ఒకటే కాకుండా మిగతా ఏ కేటగిరీలో ఉన్నారో మీరు ఆ కేటగిరి వారిగా మీకు సంబంధించిన ఉపకరణాన్ని ఆన్లైన్లో అప్లై చేసుకోవచ్చును ఈ విషయం అందరికీ తెలియాలనే ఉద్దేశంతో నేను ఈ స్టేట్మెంట్ ఇవ్వడం జరుగుతుంది.ఎవరెవరు ఎలిజిబుల్ అనేది మన స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య వర్మ గారితో మాట్లాడడం జరిగింది. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఉపకరణాలు పంపిణీ చేయడం జరుగుతుందని మన చైర్మన్ గారు చెప్పారు యన్ పీ ఆర్ డి ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్సా ఆంజనేయులు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఓ ప్రకటనలో తెలిపారు.

## యం.బి.సీయోన్ ప్రార్థన మందిరం ప్రారంభోత్సవంలో



గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 8 (మన సాక్షి గొంతిక) జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మండలం ఉత్తనూర్ గ్రామం లో క్రైస్తవ సభ్యుల ఆహ్వానం మేరకు యం.బి. సీయోన్ ప్రార్థన మందిరం ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు పాల్గొన్ని క్రైస్తవ కుటుంబ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు తదనంతరం సంఘం సభ్యులు మాజీ సింగిల్ విండో అధ్యక్షులు ని ఎన్ శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు యం.బి సీయోన్ సంఘం సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

### పేదప్రజల అభివృద్ధి
## సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం



స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 08, (మన సాక్షి గొంతుక) : పేదప్రజల అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయమని చిల్పూరుగుట్ట దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు అన్నారు. మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు ఆదివారం చిల్పూరు మండలంలోని పల్లగుట్ట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల భూమిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా శ్రీధర్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇండ్లు సకాలంలో నిర్మించుకొని బిల్లులు పొందాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతర ప్రక్రియ అని అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇండ్లు వస్తాయని అన్నారు. మొదటి విడతలో రాని వారు నిరాశ చెందకూడదని మరో విడతలో తప్పకుండా లబ్ది పొందుతారని తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు బాబు నాయక్, గడ్డమీది సురేష్, చిర్ర నాగరాజు, దార రాజు, పేరాల సుధాకర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొంతం వెంకటేశ్వర్లు, ఎనగందుల నరసింహారెడ్డి, గుర్రపు రమ, ఇసురం యేసు, కన్నబోయిన రజిత తదితరులు పాల్గొన్నారు.

### మాగంటి అంతిమయాత్రలో
## పాల్గొన్న ఎంపి రవిచంద్ర..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్మన సాక్షి గొంతుక జూన్ 8 హైదరాబాద్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రులు కేటీఆర్, తన్నీరు హరీష్ రావు, పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్,మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తదితర ప్రముఖులతో కలిసి దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అంతిమయాత్రలో పాల్గొని అంత్యక్రియలకు హాజరయ్యారు.మాదాపూర్ డాక్టర్స్ కాలనీలోని గోపీనాథ్ నివాసం నుంచి ప్రారంభమైన అంతిమయాత్ర మాదాపూర్, జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్,ఫిల్మ్ నగర్ మీదుగా మహా ప్రస్థానం చేరుకుంది.ఎంపీ రవిచంద్ర, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు తదితరులతో కలిసి గోపీనాథ్ పార్థివదేహాన్ని ఉంచిన పాడేను కొంత దూరం మోసి ఘనంగా నివాళు లర్పించారు.స్వర్గీయ గోపీనాథ్ అంతిమయాత్రలో ఎమ్మెల్యేలు పద్మారావు గౌడ్, మల్లారెడ్డి, కాలేరు వెంకటేష్, సుధీర్ రెడ్డి, మాణిక్ రావులతో పాటు బీఆర్ఎస్ శ్రేణులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



### ఆడబిడ్డ వివాహానికి పెళ్లి కానుకను
## అందించిన వాస్విక్ ఫౌండేషన్.

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. జనగామ జిల్లా బచన్నపేట మండలం పడమటికేశవపూర్ గ్రామంలోని గండు కనకయ్యా వినోద గార్ల కూతురు రిచా వివాహానికి వాస్విక్ ఫౌండేషన్ ఛైర్మెన్ నిడిగొండ నరేష్ కుమార్ మరియు వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి,లు గ్రామస్థులు చల్ల శ్రీనివాస్ రెడ్డి అభ్యర్థన మేరకు పెళ్ళి కానుకగా పుస్తే మట్టెలను వాస్విక్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఆముదాల భూపాల్ రెడ్డి శివరాత్రి మహేష్ ల చేతులమీదుగా వారి, ఇంటివద్ద వివాహ స్థలంలో అందించారు,అనంతరం వారి కుటుంబ సభ్యులు అడగగానే సహాయం అందించినందుకు ఆనందాన్ని వ్యకతపరుస్తూ కృతజ్ఞతలు తెలిపారు, కార్యక్రమంలో రాజుపేట గోపాల్, ఎర్రోళ్ల మహేష్, తమ్మల పరమేశ్వర్,గర్నేపల్లి వేణు,గంగరబోయిన నవీన్,వేముల చెందు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.



మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం ఇటికలపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరి పాఠశాల లో 2006-07 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తమ జ్ఞాపకాలను, ఆనాటి మధురస్మృతులను గుర్తుచేసుకున్నారు,పాఠశాల జీవితంలో తమ మధురానుభూతులను అందరితో పంచుకున్నారు, తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పూల వర్షం తో స్వాగత పలుకుతూ ఘనంగా సన్మానించుకుంటూ వారి ఆశీస్సులు తీసుకున్నారు, తమ అనుభవాలను పంచుకున్న ఉపాధ్యాయులు ఉపన్యాసం ప్రత్యేక ఆకర్షణీయం,ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, ఈ రోజు కోసం ఎన్నో సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్నామని చివరకు ఇలాంటి రోజు వచ్చిందని తెలుపుతూ, వారి మిత్రులను మళ్ళీ 18 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు,అలాగే తమాతోటి విద్యార్థులకు ఎలాంటి సమస్య వచ్చిన తాము అండగా ఉంటాము అని అన్నారు, పిలువగానే వచ్చిన ఉపాధ్యాయులకు తన్యవాదాలు తెలుపుకుంటూ, ఈ కార్యక్రమం ఏర్పాటు కోసం ఎంతో శ్రమించి, విజయవంతం చేసిన తమ మిత్రులకు ధన్యవాదాలు తెలుపుకున్నారు.

## పుష్పలంకరణ కార్యక్రమం లో పాల్గొన్న...



ఖిల్లా ఘనపూర్ మండల్ మన సాక్షి గొంతుక ప్రతి నిధి. రామకృష్ణ శ్రీనివాస్ 8-6-2025పానగల్ మండల్ అన్నారం గ్రామమం లోని మాజీ సర్పంచ్ ఎల్లపు మహేష్ నాయుడు లావణ్య గార్ల ఆహ్వానం మేరకు వారి కుమార్తె నందిని పుష్పలంకరణ వేడుక లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి న పగిడా ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లాపూర్ వారితో పాటు పొట్టి నేని గోపాల కృష్ణ నాయుడు, అరటి నారమ్మ నరసింహ మాజీ ఎంపీటీసీ ప్రవీణ్ కుమార్ రెడ్డి మాజీ ఉప సర్పంచ్ సుంకరి శ్రీను నర్సింహా గౌడ్ అరటి నర్సింహా మాజీ వార్డు నెంబర్ అరటి శ్రీనివాసులు, దాస రాజుల విష్ణు చంద్రశేఖర్ గౌడ్ సంగనమోని వెంకటయ్య మత్స కార సంఘమ్ అధ్యక్షులు ఎర్ర కొండా రెడ్డి. డీ లర్ శ్రీనివాసులు. నీలం రాజు విష్ణు తదితరులు పాల్గొన్నారు

### శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో జిహెచ్ఎంసి జాయింట్
## కమిషనర్ రాధసతీష్ చందర్ ప్రత్యేక పూజలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11 వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో ఆదివారం జిహెచ్ఎంసి జాయింట్ కమిషనర్ రాధసతీష్ చందర్ దంపతులు స్వామి వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు వీరేష్ వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ నిర్వాహకులు జాయింట్ కమిషనర్ దంపతులను స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కమిషనర్ రాధ మాట్లాడుతూ బ్రహ్మసూత్ర మరకత లింగానికి పూజలు చేయడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. శంకర్‌పల్లి మండల అభివృద్ధి అధికారినిగా నాలుగు సంవత్సరాలు పనిచేశానని గుర్తు చేశారు. ఎంపీడీవోగా ఉద్యోగం చేసేటప్పుడు ఒకసారి మరకత శివాలయానికి వచ్చానని, మరల రెండోసారి శివాలయానికి రావడం జరిగిందని పేర్కొన్నారు. స్వామివారి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆమె కోరుకున్నారు. కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షుడు సదానందం గౌడ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వాకిటి శ్రీహరి ముదిరాజ్‌కు మంత్రిపదవి లభించిన సందర్భంగా

శంషాబాద్ ముదిరాజ్ సంఘం తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలు

– శంషాబాద్ పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్



శంషాబాద్, జూన్ 8(మన సాక్షి గొంతుక)తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన గౌరవనీయులు వాకిటి శ్రీహరి ముదిరాజ్, నూతనంగా మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా శంషాబాద్ టౌన్ మున్సిపాలిటీ ముదిరాజ్ సంఘం తరఫున సంఘ అధ్యక్షుడు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్,హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "బీసీ వర్గాలకు, ముఖ్యంగా ముదిరాజ్ సామాజిక వర్గానికి ఎంతో గర్వకారణమైన ఘట్టం ఇది. వాకిటి శ్రీహరి,చిన్నతనం నుండే ప్రజల మధ్య జీవిస్తూ, సామాజిక సేవతో ఎదిగిన నేత. సామాజిక న్యాయం కోసం పోరాడిన వ్యక్తి మంత్రిగా బాధ్యతలు చేపట్టడం ద్వారా రాష్ట్రంలో ముదిరాజ్ వర్గానికి గొప్ప గుర్తింపు లభించినట్టే" అని చెప్పారు.శ్రీహరి ముదిరాజ్ మంత్రిగా బాధ్యతలు స్వీకరించడం ద్వారా రాష్ట్రంలోని అన్ని బీసీ వర్గాలకు న్యాయం జరిగే దిశగా చర్యలు తీసుకుంటారని, ముఖ్యంగా పేదల అభ్యున్నతికి, విద్యా, ఉపాధి రంగాలలో అనేక శ్రేయస్కరమైన కార్యక్రమాలు చేపడతారని మనోజ్ ఆశాభావం వ్యక్తం చేశారు.ఇంకా మాట్లాడుతూ "ముదిరాజ్ వర్గ ప్రజల తరఫున, శంషాబాద్ మున్సిపాలిటీ ముదిరాజ్ సంఘం తరఫున మేము ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాము. ఆయన నాయకత్వంలో మా వర్గానికి వెలుగు తెచ్చే పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు అమలవ్వాలని ఆకాంక్షిస్తున్నాము," అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సంఘ సభ్యులు, స్థానిక ముదిరాజ్ పెద్దలు, యువ నాయకులు, మహిళా ప్రతినిధులు హర్షాతిరేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. వాకిటి శ్రీహరి ముదిరాజ్ నాయకత్వం వల్ల బీసీల స్వాభిమానాన్ని మరింత బలపరచే అవకాశం ఏర్పడిందని వారు పేర్కొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికీ ఇల్లు



మన సాక్షి గొంతుక /షాద్‌నగర్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకుడు, మాజీ వార్డు సభ్యుడు ఎర్రోళ్ల జగన్ మాట్లాడుతూ %-% "ఇందిరమ్మ రాజ్యంలో పార్టీలు, మతాలు, కులాలకు సంబంధం లేకుండా ప్రతి పేదవాడికి గృహ నిర్మాణం జరుగుతుంది. పక్కా ఇల్లు కలగాలన్న ప్రతి పేదవాడి కలను నిజం చేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం" అని చెప్పారు.అయితే గతంలో పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాత్రం న్యాయం జరగలేదని విమర్శించారు. "దళిత బంధు పేరుతో కేవలం బీఆర్ఎస్ కార్యకర్తలకే ప్యాకేజీలు ఇచ్చారు. కొన్ని ఊర్లకు ఒకటి రెండు ప్యాకేజీలే వచ్చాయి. ఎక్కడా సమానంగా అందజేయలేదు. పైగా దళితుల మధ్య చిచ్చు పెట్టే విధంగా పద్దతిలేకుండా పంపిణీ చేశారు. అర్హతలున్న పేదవారికి కాకుండా ఆర్థికంగా బలమైనవారికి బంధు ప్యాకేజీలు ఇచ్చారు," అని జగన్ పేర్కొన్నారు.అదే విధంగా, సీఎం రిలీఫ్ ఫండ్ కూడా బీఆర్ఎస్ కార్యకర్తలకే పరిమితమైపోయిందని, ప్రజలకు అన్యాయం జరిగిందని విమర్శించారు.కానీ ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నేతృత్వంలో, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్క పేదవాడికి ఇంటి కల నెరవేర్చే విధంగా పథకాలు అమలు చేస్తున్నారని ఎర్రోళ్ల జగన్ తెలిపారు."కాంగ్రెస్ అంటే కేవలం రాజకీయ పార్టీ కాదు, అది సామాజిక న్యాయం కోసం పోరాటం చేసే ఉద్యమం," అని స్పష్టం చేసారు.



### వీర సైనికుడిని ఘనంగా
## సన్మానించిన శ్రీరాములు అందెల

సైనికుల త్యాగాలను గౌరవించడం మనందరి బాధ్యత – శ్రీరాములు అందెల

మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సి ఎన్ రెడ్డి కాలనీ వాస్తవ్యులు, వీర సైనికుడు వెంకట స్వామి ఇటీవల మన త్రివిధ దళాలు నిర్వహించిన

ఆపరేషన్ సింధూర్ సమయంలో దేశ సరిహద్దుల్లో సేవలు అందించి తిరిగి ఇంటికి చేరుకున్న సందర్భంలో ఈరోజు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు వెంకటస్వామి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో మరియు పూలమాలతో ఘనంగా సత్కరించి గౌరవించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ మన దేశానికి అత్యంత అవసరమైన సమయాల్లో సైనికుల యొక్క త్యాగం, ధైర్యం మరియు శౌర్యాన్ని గుర్తించడమే కాదు, వారు చేసిన సేవలను ప్రజలందరికీ గుర్తు చేస్తూ గౌరవించడం మనందరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికుడు శివారెడ్డి, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రావుల మల్లేష్, వరికుప్పల వెంకటేష్, మోతిలాల్ నాయక్, క్యారగారి అరవింద్, శ్రీను నాయక్, రమేష్ నాయక్, కాలనీవాసులు చెట్టి చైతన్య, మూడవత్ వినయ్, ధారా సంతోష్, ఎం రామలింగం, శ్రీనివాస్, శివారెడ్డి, జగదీశ్ రెడ్డి, సిద్ధాంత్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న శ్రీరాములు అందెల



మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో ఈరోజు శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణం మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ యొక్క మహోత్సవానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరై మల్లన్న స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులందరూ కలిసి శ్రీరాములు ని ఘనంగా స్వాగతించి సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ సంస్కృతి, సాంప్రదాయాలు మన సమాజానికి పునాది లాంటివి అని, ఇలాంటి పవిత్ర కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం, మరియు మన ప్రాంత ప్రజలందరిపై మల్లికార్జున స్వామి వారి ఆశీస్సులు ఎప్పటికీ ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి , అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు మద్ది సబితా రాజశేఖర్ రెడ్డి, యాతం పవన్ కుమార్, కంటెస్టెడ్ కార్పొరేటర్ కార్పొరేషన్ ఓబిసి మోర్చా అధ్యక్షులు పెరమోని నరేష్ యాదవ్, కొత్తగూడ మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు అమరేందర్ రెడ్డి, పెద్ద గొల్ల శంకరయ్య యాదవ్, ఎలగపల్లి యాదగిరి యాదవ్, బండారి గోపాల్ యాదవ్, యాతం మహేందర్ యాదవ్, కడారి మహేందర్ యాదవ్, చిలుకూరు చంద్రయ్య యాదవ్, శంకర్ యాదవ్, మల్లేష్ యాదవ్, పెరమోని నరేష్ యాదవ్, ఆంజనేయులు యాదవ్, శ్రీశైలం యాదవ్, గురూజని గణేష్ గౌడ్, అశోక్ ముదిరాజ్, నరేందర్ యాదవ్, సాయిరాం, సందీప్, యాదగిరి, శ్రీహరి మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై పైవంతెనల నిర్మాణానికి కృషిచేసిన

# ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు



**100 కోట్ల వ్యయంతో పైవంతెనల మంజూరు, రహదారి ప్రమాదాల నివారణకు మేలుచేసే చర్య**

**కేశంపేట, కొత్తూర్, ఫరూక్‌నగర్ మండల ప్రజలకు అమూల్యమైన మౌలిక సదుపాయం**

**తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి తరఫున ప్రజల కృతజ్ఞతలు**

మన సాక్షి గొంతుక /షాద్ నగర్ నియోజకవర్గానికి చెందిన ప్రజల,మెరుగైన,రవాణా,సదుపాయాలను దృష్టిలో ఉంచుకొని, షాద్ నగర్ బైపాస్ ప్రాంతంలోని కొత్తూరు నుండి బూర్గుల వరకు జాతీయ రహదారిపై భారీ ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఈ క్రమంలో, 100 కోట్ల రూపాయల వ్యయంతో పైవంతెనల నిర్మాణానికి శ్రమించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు కేశంపేట మాజీ జడ్పిటిసి సభ్యురాలు శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి.ఈ పైవంతెనల నిర్మాణం వల్ల రహదారిపై జరిగే ప్రమాదాలు తగ్గుతాయని, ప్రాణనష్టాలు నివారించబడతాయని ఆమె పేర్కొన్నారు. అలాగే, కేశంపేట, కొత్తూర్, ఫరూక్‌నగర్ మండలాలకు చెందిన వేలాది మంది ప్రయాణికులు, రైతులు, వాణిజ్య కార్యకలాపాలలో పాల్గొనే వ్యాపారులకు ఇది పెద్ద ఊరటగా మారుతుందని తెలిపారు.ఇది మన ప్రాంత అభివృద్ధికి చక్కటి ఉదాహరణ. ప్రజల తరఫున ఎమ్మెల్యే హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఈ ప్రాజెక్టు త్వరగా పూర్తవ్వాలని ఆకాంక్షిస్తున్నాను," అని తాండ్ర విశాల స్పష్టం చేశారు.ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు మరింత ప్రోత్సాహం పొందాలని, ప్రతి మండలానికి ఈ తరహా మౌలిక సదుపాయాలు కల్పించాలనే అభీష్టం తనదని ఆమె అన్నారు. ప్రజల సంక్షేమానికి అంకితమైన నాయకత్వం షాద్ నగర్ ప్రజలకు వరమని అభిప్రాయపడ్డారు.

# ఎల్లికట్టలో బట్టర్ ఫ్లై టీటైం ప్రారంభం

## ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



ఫరూఖ్‌నగర్, జూన్ 8(మన సాక్షి గొంతుక:ఆర్ ఆర్ గౌడ్)

షాద్‌నగర్ నియోజకవర్గం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని ఎల్లికట్ట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన బట్టర్ ఫ్లై టీటైం ఆహార, పానీయ కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి సభ్యులు నాగర్‌కుంట నవీన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ "యువత తమ స్వశక్తిపై ఆధారపడి ఎదుగుదల వైపు అడుగులు వేయడం అభినందనీయం. యువకులు ఉద్యోగాల కోసం ఎదురు చూసే బదులు, తామే ఉపాధి సృష్టించగలగడం అభివృద్ధికి నిదర్శనం. ఇలాంటి ప్రయత్నాల ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ఆర్థికంగా అభివృద్ధి సాధించవచ్చు" అని అన్నారు. యువ పారిశ్రామికవేత్తలైన మొగిలిగిద్ద కన్నా మరియు ప్రశాంత్ స్వప్రయత్నంతో ఈ టీటైం కేంద్రాన్ని ప్రారంభించడం స్ఫూర్తిదాయకమని చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు సాయి యాదవ్, యాదయ్య, ఎంపీటీసీ అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు మాహాదేవ్‌పూర్ రవీందర్ రెడ్డి, రామస్వామి, పరమేశ్వర్ రెడ్డి, నరేష్, బద్దుల సురేష్, శివ చారి, గుట్ట రాజు, అన్వారి రాజు, సుధీర్, మధు తదితరులు పాల్గొన్నారు.స్థానికంగా యువతకు ఉపాధి కల్పించే దిశగా ఏర్పాటైన ఈ కేంద్రం భవిష్యత్తులో మరిన్ని ఉద్యోగ అవకాశాలకు దోహదపడుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామస్థుల నుంచి కార్యక్రమానికి విశేష స్పందన లభించినది.

# పోచమ్మ తల్లి ఆశీస్సులు పల్లెలపై ఉండాలి:

**లేమూర్ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డికీ ఘన స్వాగతం**



మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) మహేశ్వరం నియోజకవర్గంపై చల్లని చూపు ఉండాలి.ఆరోగ్య తెలంగాణ, అవినీతి అంతం, యువతకు ఉద్యోగ, ఉపాధి మార్గాలు వచ్చేలా చల్లని దీవెనలు మహేశ్వరం నియోజకవర్గంపై ఉండాలని శ్రీపోచమ్మ తల్లిని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి వేడుకున్నారు. కందుకూరు మండలం లేమూరు గ్రామంలో శ్రీ పోచమ్మ అమ్మవారి విగ్రహ పునఃప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. లక్ష్మారెడ్డి.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి పై పోచమ్మ తల్లి దయ ఉండి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కేఎల్ఆర్ కోరుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని ఘనంగా సన్మానించారు.



## గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న

# అఖిలపక్ష కమిటీ నాయకులు

గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 8 (మన సాక్షి గొంతుక)జోగులాంబ గద్వాల జిల్లా, ఐజ మున్సిపాలిటీ కేంద్రంలో అఖిలపక్ష కమిటీ నాయకుడు పౌర హక్కుల సంఘం నేత విజయభాస్కర్ రెడ్డి గారి పిలుపు మేరకు ఈరోజు మధ్యాహ్నం వారి షాపింగ్ కాంప్లెక్స్ ఐజ పట్టణంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ పక్కన నూతనంగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవానికి హాజరైనారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారునాగరదొడ్డి వెంకట రాములు, దండోరా ఆంజనేయులు, ఎండి తాహెర్, కురువ పల్లయ్య, జగపతి రెడ్డి గారు, పులికల్ ప్రభాకర్, విజయ్ కుమార్ శెట్టి, నరసింహులు, వీరేశ్, మహదేవ్, కిష్టన్న, వినోద్, ఫిలిప్, రాజు తదితరులు పాల్గొన్నారు

## జాణంపేటలో భవానిమాత

# విగ్రహ ప్రతిష్ఠ

ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించాను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



షాద్‌నగర్, జూన్ 8 (మన సాక్షి గొంతుక ప్రతినిధి):పట్టణంలోని 14వ వార్డు జాణంపేటలో భవానిమాత ఆలయంలో విగ్రహ పునః ప్రతిష్ఠ మహోత్సవం శాస్త్రోక్తంగా, భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. వేదమంత్రోచ్చారణల మధ్య ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాహుతులు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శాసనమండలి సభ్యుడు నవీన్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ "ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలి. సమాజంలో శాంతి, ఐక్యత, స్నేహభావం పెరగాలి అనే ఆకాంక్షతో అమ్మవారిని ప్రార్థించాను. ఆలయాలు ఆధ్యాత్మికతకు ఆధారంగా నిలుస్తూ, ఇలాంటి మహోత్సవాలు మన సంస్కృతిని, సంప్రదాయాలను నిలబెట్టే అవకాశంగా ఉంటాయి" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని మాజీ కౌన్సిలర్ బచ్చలి నర్సింహ ఆధ్వర్యంలో నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ఠ కోసం స్థానికులు విశేషంగా సహకరించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.

ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్ కొందూటి నరేందర్, సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు.కార్యక్రమంలో పాల్గొన్నవారు.కానుగ అనంతయ్య, చిన్న యాదగిరి, యుగేందర్, దినేష్ సాగర్, మంగ శ్రీశైలం, పిట్టల మల్లేష్, శివ, మధు, శివ చారి, సుధీర్, గుట్ట రాజు, పిఎన్ గౌడ్, అన్వారీ రాజు తదితరులు.స్థానిక యువత, భక్తుల సహకారంతో ఈ దైవ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు.

# ప్రతి జర్నలిస్టుకు బీమా చేయిస్తా...



వాస్తవాలను తెలుసుకొని నిర్భయంగా రాస్తేనే సమాజానికి మేలు,గ్రామస్థాయి నుంచి వచ్చిన నాకు జర్నలిస్టుల సమస్యలు తెలుసు,అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు ఇందిరమ్మ ఇండ్లు వర్తింప చేస్తాం,త్వరలోనే జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనానికి స్థలం నిధులు మంజూరుపై హామీ,జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం లో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ప్రతి జర్నలిస్టుకు తానే స్వయంగా బీమా చేయిస్తాననిఅందుకుసంబంధించిన చర్యలు చేపట్టాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి జర్నలిస్టులకు హామీఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో నిర్వహించినవనపర్తినియోజకవర్గం స్థాయి జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారుప్రజలు తనకు ఇచ్చిన అవకాశాన్ని ఒక సామాన్య వ్యక్తి గా ప్రజలతో మమేకమై నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు.నియంత్రుత్వ పోకడాతో కాకుండా స్నేహపూ ర్వకంగా ఎవరి ఆత్మగౌరవం దెబ్బతీయకుండా స్వేచ్ఛ వాతావరణం లోపరిపాల ననందిస్తానన్నారు.ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులగా ఉన్న జర్నలిస్టుల నిజాల ను,సమస్యలను నిర్భయంగా వ్రాయాలని సూచించారు.గత ప్రభుత్వ హయాంలో సామాన్యప్రజలకునిత్యావసరాలనుసమాకుర్చడంల,రైతులకు,వ్యాపారస్తులకు మౌలిక వసతు లు,సాగు నీరు,విధ్యుత్ సౌకర్యలు కల్పించడంవిఫలమైదన్నారు.నిర్లక్ష్యానికి,నిస్పృహ కు లోనైనా ప్రతి రంగాలను కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధికి తార్కణం నిలిచేలా చేసి చూపిస్తాన్నారు.చాలా ఏండ్లుగా అసంపూర్తిగామిగిలిపోయినావనపర్తి జిల్లామండలాల ప్రెస్ క్లబ్ స్థలం,భవన నిర్మాణం,అర్హులైన ప్రతి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయింపు రాజీవ్ యువశక్తి పథకం వర్తింపు ప్రక్రియ పూర్తి చేసేందుకు తాను బాధ్యత తీసుకుంటాని జర్నలిస్టులకు భరోసా కల్పించారుజర్నలిస్టుల కుటుంబాలకు విద్యా,వైద్యం రంగాలలో రాయితీలను కల్పించేలా,నియోజకవర్గం లోని ప్రతి జర్నలిస్టుకు భీమా సౌకర్యం తానుచేయిస్తానన్నారు.జర్నలిస్టులకు భవిష్యత్తు లో ప్రభుత్వం తరఫున ఎటువంటి సహాయం చేసేందుకు ఏళ్ల వేళల అందుబాటులో ఉంటానని భరోసా కల్పించారు.జర్నలిస్టులు ఎమ్మెల్యే దృష్టి కి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానన్నారు.వనపర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల జర్నలిస్టులు పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
# మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 09 జూన్ 2025

## పలు శుభకార్యములో పాల్గొన్న...

### వనపర్తి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి,



ఖిల్లా ఘనాపూర్ మండల్ జూన్ 8 (మనసాక్షి రామకృష్ణ శ్రీనివాస్):బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బిరెడ్డి వెంకట్ రెడ్డి ,బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మణి వర్ధన్ సాగర్,పెద్ద మందడి మండల అధ్యక్షులు చెన్నయ్య, బిజెపి నాయకులు రాఘవేంద్రర్ కొమ్ము శ్రీనివాసులు , వనపర్తి బిజెపీ పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి మామిళ్ళపల్లి రాయన్న సాగర్ ,గోపాల్పేట్ మండల అధ్యక్షులు తిరుపతి రెడ్డి ,సాయిరాం,బాల్ రాజు,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన రాజేంద్రనగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

### ఎమ్మెల్యేకు సీఎం ఆత్మీయ ఆహ్వానం



హైదరాబాద్, జూన్ 8 (మన సాక్షి గొంతుక):రాజేంద్రనగర్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, ఆదివారం ఉదయం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసమావేశంహైదరాబాదులోని చంద్రబాబు నివాసంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రకాష్ గౌడ్ సీఎం చంద్రబాబుకు పూల బొకేతో శుభాకాంక్షలు తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆయనను ఆత్మీయంగా ఆహ్వానించారు. ఇద్దరు నేతలు రాష్ట్రాల అభివృద్ధి, పాలనాపరమైన అంశాలపై స్నేహపూర్వకంగాచర్చించారు. చంద్రబాబు మాట్లాడుతూ "ప్రజలతో నిత్యం సమన్వయం కలిగి పనిచేయడం ఒక ప్రజాప్రతినిధిగా అత్యంత కీలకం. అభివృద్ధి లక్ష్యంగా సేవా దృక్పథంతో ముందుకు సాగాలని" ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు సూచించారు. ఈ భేటీ స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగిందని సమాచారం. అనంతరం ప్రకాష్ గౌడ్, సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు.

## సహాయ పరికరాల దరఖాస్తు

## గడువు పొడగించాలి

షాద్ నగర్, జూన్ 8 (మన సాక్షి గొంతుక ప్రతినిధి):వికలాంగుల కోసం ఉచితంగా ప్రభుత్వం అందిస్తున్న సహాయ పరికరాల దరఖాస్తు గడువును ఈ నెల 30 వరకు పొడగించాలంటూ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్పీఆర్డీ) డిమాండ్ చేసింది. ప్రభుత్వ విడుదల చేసిన నోటిఫికేషన్‌ను తక్షణమే సవరించకుంటే ఆందోళన తప్పదని కమిటీ స్పష్టం చేసింది. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా ఎన్పీఆర్డీ అధ్యక్షుడు ఆశన్నగారి,భుజంగారెడ్డి మాట్లాడుతూ జూన్ 6న ప్రభుత్వం విడుదల చేసిన టీవీసీసీ/%జ%1/119/2024 నంబర్‌తో కూడిన నోటిఫికేషన్ ప్రకారం, జూన్ 7 నుండి 18 వరకు మాత్రమే ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పేర్కొంది. కేవలం 11 రోజుల వ్యవధిలో అవసరమైన ధృవపత్రాలు సేకరించడం చాలా మందికి సాధ్యపడదు. ముఖ్యంగా గ్రామీణ వికలాంగులకు ఇది అసాధ్యం. దాంతో అనేకమంది లబ్ధిదారులు ఈ అవకాశాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది" అని వివరించారు. భారీగా రూ.35 కోట్లు మంజూరు చేయడంపై ప్రభుత్వాన్ని ప్రశంసించిన ఆయన, గడువు పరిమితి విషయంలో సవరణ అవసరం ఉందన్నారు. అలాగే ఆన్లైన్ దరఖాస్తులతో పాటు ఆఫ్‌లైన్ ప్రక్రియకు కూడా అవకాశం కల్పించాలని కోరారు. వికలాంగులు సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న ఈ పథకం, తగిన సమయం కల్పించకపోతే, వారిలో తీవ్ర నిరాశను కలిగించే అవకాశం ఉందని భుజంగారెడ్డి పేర్కొన్నారు. "టీవీసీసీ చైర్మన్ ముత్తినేని వీరయ్య తక్షణమే జోక్యం చేసుకొని, సంబంధిత అధికారుల దృష్టికి సవరణ అవసరాన్ని తీసుకెళ్లాలి. లేకపోతే జాతీయ వేదిక ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతాం" అని హెచ్చరించారు.




## జననేతకు జన్మదిన శుభాకాంక్షలు

### పిఎసిఎస్ డైరెక్టర్ మహేశ్వరం కాడమోని ప్రభాకర్



మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో రైతుల సమస్యలు ఎల్లప్పుడూ ప్రజల్లో తిరుగుతూ... రైతులకు అండగా ఉంటూ... ప్రత్యేకమైన గుర్తింపును పెంపొందించుకున్నటువంటి అలాగే బిఆర్ఎస్ పార్టీ నుండి కార్యకర్తలకు ఎక్కడ ఎలాంటి సమస్య వచ్చిన వెన్నంటూ ఉండి నేనున్నాను అంటూ ఎల్లప్పుడూ కార్యకర్తలకు అండగా ఉంటూ.. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు.. నియోజకవర్గంలో జరిగే కార్యకర్తల సమావేశాలలో.. మరియు పిఎసిఎస్ డైరెక్టర్ మహేశ్వరం రైతుల పక్షాన ఉంటూ... ఎంతోమంది అభిమానాన్ని పెంపొందించుకున్నటువంటి.. ప్రభాకర్ కి ఆ యొక్క భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ.... సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్

## మంత్రి వివేక్‌ను కలిసిన నర్ర గిరి శుభాకాంక్షలు, ధన్యవాదాలు

### దళితులకు మంత్రి పదవి కల్పించిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు



హైదరాబాద్, జూన్ 8 (మన సాక్షి గొంతుక ప్రతినిధి):నూతనంగా మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఎమ్మెల్యే గడ్డం వివేక్‌ను ఆదివారం శుభాకాంక్షలతో కలిశారు శంషాబాద్ సిపిఐ మండల కార్యదర్శి నర్ర గిరి. ఇటీవల ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో నిర్వహించిన క్యాబినెట్ విస్తరణలో వివేక్‌కు మంత్రి పదవి లభించడం పట్ల దళిత సంఘాలు, కాంగ్రెస్ వర్గాలు ఆనందం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా నర్ర గిరి మాట్లాడుతూ "అణగారిన వర్గానికి చెందిన నేతకు మంత్రి పదవి లభించడం అభినందనీయం. ఇది సీఎం రేవంత్ రెడ్డి సామాజిక న్యాయం పట్ల ఉన్న తపనకు నిదర్శనం. మంత్రిగా సామాజిక న్యాయం, సమానత్వానికి పెద్దపీట వేయాలని" విజ్ఞప్తి చేశారు. గడ్డం వివేక్ రాజకీయంగా క్రమంగా ఎదుగుతూ ఈ స్థాయికి చేరుకోవడం దళితులందరికీ గర్వకారణమని గిరి పేర్కొన్నారు. అలాగే "ప్రజలు, ముఖ్యంగా అణగారిన వర్గాలకు చెందిన వారు తమ సమస్యలపై వస్తే ఎలాంటి వేధింపులు లేకుండా సహాయం అందించాలని" మంత్రిని కోరారు. ఈ సందర్భంగా మంత్రి గడ్డం వివేక్ కూడా "అణగారిన వర్గాల అభ్యున్నతే తనకు ప్రధాన లక్ష్యం. అందుకు తగిన విధంగా అన్ని రంగాల్లో కృషి చేస్తా" అని భరోసా ఇచ్చారు.

## నేడు నందిగామకు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రాక



నందిగామ, జూన్ 9 (మన సాక్షి గొంతుక ప్రతినిధి):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల గృహ నిర్మాణ పథకం కింద నందిగామ గ్రామంలో గృహ నిర్మాణ పనులకు భూమిపూజ కార్యక్రమం సోమవారం ఉదయం 9:00 గంటలకు జరగనుంది. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, మైనారిటీ సంఘాల ప్రతినిధులు, మహిళా శ్రేణులు, లబ్ధిదారులు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతున్నారు. నందిగామ కాంగ్రెస్ పార్టీ కమిటీ ఉపాధ్యక్షుడు సప్పిడి మహేష్ ఈ విషయాన్ని తెలియజేస్తూ మాట్లాడుతూ,"ఈ కార్యక్రమం గ్రామ అభివృద్ధికి నాంది పలికేలా ఉండనుంది. ఇళ్ల కలను నిజం చేసుకోవాలని ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు ఇది గొప్ప అవకాశమని" పేర్కొన్నారు.

## గోమాతలను కోసినందుకు మండిపడ్డ మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్

### పెద్దపులి నాగారం గ్రామంలో ఘటన



మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో బక్రీద్ పండుగ సందర్భంగా.. మాజీ ఎంపీపీ గుండె వెంకటేష్ మాట్లాడుతూ.. హిందూ సోదరులు గోమాతలను పూజిస్తుంటే... మరోవైపు ముస్లింలు గోమాతలను కోసివేసి ఫినిష్ అని ప్రతి ముస్లిమ్స్ స్టేటస్ పెట్టుకోవడం జరిగింది దీనిపై చాలా వీడియోస్ మా దగ్గర ఉన్నాయి అలాగే.. మహేశ్వరం సిఐ కి మరియు ఉన్నత అధికారులకు ఇప్పటికే ఫిర్యాదు చేయడం జరిగింది దీనిపై వెంటనే చర్యలు చేపట్టకపోతే.. రేపు అనగా సోమవారం లేదా మంగళవారం రోజున పెద్దపులి నాగారం గ్రామంలో.. బందును నిర్వహించడం జరుగుతుంది వీరిని కఠినంగా శిక్షించవలసిందిగా అధికారులను కోరుకుంటున్నాం లేనియెడల హిందూ సోదరులందరూ కూడా ఏకమై పెద్ద ఎత్తున పెద్దపులి నాగారం గ్రామంలోనే కాకుండా మండలంలో మరియు జిల్లా వ్యాప్తంగా ఈ యొక్క బందుకు పిలుపును తెలియజేస్తాం వెంటనే కఠినమైన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాం అని మాజీ ఎంపీపీ గుండె వెంకటేష్ తెలియజేశారు...

## గోమాతలను తల్లిగా ఆరాధిస్తాం... మీరు కోసేస్తారా

### బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సాయికృష్ణ రెడ్డి



మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో బక్రీద్ పండుగ సందర్భంగా.. హిందువులు గోమాతను ఒక తల్లి లాగా ఆరాధిస్తూ.. ఉంటే ముస్లిమ్స్ మాత్రం కోసి ఫినిష్ అని స్టేటస్లు పెట్టుకోవడం యావత్తు తెలంగాణవ్యాప్తంగా.. స్పందించవలసిన అవసరం ఉందంటూ ఘాటుగా విమర్శలు చేసిన సాయి కృష్ణారెడ్డి వెంటనే మహేశ్వరం సీఐ దోషులను శిక్షించాలని సాయి కృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు లేదంటే. రేపు అనగా సోమవారం లేదా మంగళవారం పెద్ద ఎత్తున ర్యాలీలు ధర్నాలు ఉంటాయని తెలియజేశారు

## బోనమెత్తిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



మన సాక్షి గొంతుక/మల్యాల మల్యాల మండలం నూకపల్లి గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరిశీలించారు. అనంతరం నూకపల్లి గ్రామంలో జరుగుతున్న ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బోనాల పండుగ జాతరలో పాల్గొన్న చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తినిశ్రీనివాస్ మల్లేశ్వరి గౌడ్ , దార మాదిరెడ్డి , జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి, కనకట్ల జలంధర్, మిలిటరీ శీను, ముద్దం శ్రీనివాస్, మేక లక్ష్మణ్, కంచర్ల లక్ష్మణ చారి , కోరేపు వెంకటేష్, రామగిరి మురళి, మరి లక్ష్మణ్, చెలుమెల్ల భూమేష్ , బండి రవి, పివి రమణ , కంటే అరుణ్, కటుకూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





## పెళ్లిరోజు వేడుకలు అంగరంగ వైభవంగా

ములుగు, జూన్ 9 (మన సాక్షి గొంతుక ప్రతినిధి):అన్నెపు ప్రభు అత్తమామలు సుదర్శన్, సుజాత దంపతుల పెళ్లిరోజు వేడుకలు ములుగు మండలంలో మేడారం సమ్మక్క సారక్క ఆలయంలో సోమవారం ఘనంగా నిర్వహించబడింది. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, ఆలయ సిబ్బంది పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుక హర్షాతిరేకంగా, ఆత్మీయ వాతావరణంలోసాగింది. తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మండలి సభ్యుడు, శంషాబాద్ మండల అధ్యక్షుడు అన్నెపు ప్రభు పెళ్లిరోజు జంటను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశాడు."పరస్పర ప్రేమ, గౌరవం, నమ్మకంతో ముందుకు సాగుతున్న ఈ దంపతులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆరోగ్యంగా, ఆనందంగా కలసి నూరేళ్లు జీవించాలని ఆకాంక్షిస్తున్నా" అని అభిప్రాయపడ్డాడు. మంత్రి సీతక్క సహాయకుడు కూడా ఈ వేడుకకు హాజరై శుభాకాంక్షలు తెలిపాడు. కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి పాటలు, వినోదం, మధుర సంభాషణలతో ఈ వేడుక సాంప్రదాయబద్ధంగా సాగింది. వేడుక చివర్లో కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఇది మా జీవితంలో మరపురాని రోజు. మధుర జ్ఞాపకంగా నిలిచిపోయింది" అని ఆనందం వ్యక్తం చేశారు.

## పెద్దపులి నాగారం గ్రామంలో ధర్నాకు పిలుపు

### బక్రీద్ సందర్భంగా గోమాతను కోసేసిన సందర్భంగా మహాధర్నా



మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో మహాధర్నా లో పాల్గొనుటకు బిజెపి పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మరియు మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ ఆధ్వర్యంలో... మాజీ ఎంపీపీ కొండే వెంకటేష్.. పిలుపునిచ్చిన సందర్భంగా.. హిందువులు ప్రతి ఒక్కరూ ఉదయం 9 గంటల వరకు రావాలని తెలియజేశారు బిజెపి నాయకులు కార్యకర్తలు హిందూ సోదరులు హిందూ భక్తులు పెద్ద ఎత్తున ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనాలని మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్ పిలుపునివ్వడం జరిగింది

జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి కుమారుడు అనురాగ్ సంజన దంపతుల కుమార్తె చిన్నారి ఆద్య డోలారోహణం కార్యక్రమం హైదరాబాద్ లో జరగగా జనగామ బిఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షులు ఉల్లెంగుల నర్సింహులు,యూత్ పట్టణ అధ్యక్షులు ఉల్లెంగుల సందీప్,20వ వార్డు అధ్యక్షులు రాజు,యూత్ ప్రధాన కార్యదర్శి జాయ శ్రీశైలం,పట్టణ నాయకులు సానికే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ:



# ముదిరాజులకు గర్వకారణం

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు

## ఏఐటీయూసి శంషాబాద్ మండల అధ్యక్షులు అన్నెపు ప్రభు



హైదరాబాద్, జూన్ 8 (మన సాక్షి గొంతుక ప్రతినిధి): రాష్ట్ర ముదిరాజ్ వర్గానికి గర్వకారణంగా నిలిచే ఘట్టం చోటు చేసుకుంది. ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన మక్తల్ శాసనసభ్యుడు వాకిటి శ్రీహరికి తొలిసారిగా మంత్రిపదవి లభించడం పట్ల ముదిరాజ్ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికుల సంఘం రాష్ట్ర సభ్యుడు, ఎఐటీయూసీ శంషాబాద్ మండల అధ్యక్షుడు అన్నెపు ప్రభు మాట్లాడుతూ %-% బలమైన బీసీ వర్గమైన ముదిరాజ్‌లకు అన్యాయం జరుగుతోందనే అభిప్రాయానికి చెక్ పెడుతూ శ్రీహరికి మంత్రి పదవి ఇవ్వడం అభినందనీయం అని అన్నారు. ఎన్నాళ్లుగా ఊరిస్తూ వచ్చిన మంత్రి పదవి ఎట్టకేలకు ముదిరాజ్‌లను పలకరించిందన్నారు. రాష్ట్రంలో బీసీల్లో ప్రధాన శక్తిగా ఉన్న ముదిరాజ్ వర్గానికి ఇది గౌరవించదగ్గ అంశమని, కాంగ్రెస్ తరఫున ముదిరాజ్ వర్గం నుంచి గెలిచిన ఏకైక శాసనసభ్యుడు శ్రీహరి మంత్రి కావడం ఆ వర్గానికి నూతనోత్సాహాన్ని అందించిందని అభిప్రాయపడ్డారు. మక్తల్ లో ఇటీవల జరిగిన సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి %-% ముదిరాజ్‌ల ముద్దుబిడ్డను మంత్రిని చేస్తానని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆ హామీని నిలబెట్టుకుని మంత్రి పదవి ఇవ్వడం పట్ల రేవంత్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ముదిరాజ్ వర్గాభివృద్ధికి ఇది మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన.నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం








నల్లగొండ జిల్లా:
నాగార్జునసాగర్ నియోజకవర్గం
హాలియా పట్టణం. లక్ష్మీనరసింహ గార్డెన్స్ నందు
ఎమ్మెల్సీ వీరాభిమాని, రాష్ట్ర యువజన నాయకులు దుబ్బ శివాజీ - కల్పన వివాహ మహోత్సవం
శ్రీమన్నారాయణ ఫంక్షన్ హాల్ నందిపాడు బైపాస్ నందు మిర్యాలగూడ మండలం, చింతపల్లి గ్రామ వాస్తవ్యులు
సామల సైదిరెడ్డి కుమార్తె, దీప్తి రెడ్డి - సంజీవరెడ్డి వివాహ మహోత్సవం.
ఇట్టి వివాహ మహోత్సవ పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించిన నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి
ఎమ్మెల్సీ తో పాటు
పెద్దలు,రాష్ట్ర మాజీ ఆప్కాబ్ చైర్మన్ ఎడవల్లి విజయేందర్ రెడ్డి, తిరుమలగిరి సాగర్ మండల తాజా మాజీ జెడ్పిటిసి శ్రీమతి సూర్య భాష నాయక్, మాజీ ఎంపీపీ అల్లి పెద్దిరాజు యాదవ్,మాజీ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బీవీ రమణ రాజు, పెద్దవూర తాజా మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, కొత్తపల్లి పిఎసిఎస్ వైస్ చైర్మన్ గజ్జల శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ సంతోష్,హాలియా పట్టణ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వడ్డే సతీష్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి దోరేపల్లి వెంకటేశ్వర్లు,మండల టిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి చేగొండి కృష్ణ యాదవ్, మాజీ సర్పంచ్ వంగూరి కృష్ణ ప్రసాద్,మాజీ మార్కెట్ డైరెక్టర్ పోశం శ్రీనివాస్ గౌడ్,షరీఫ్ సార్,బేడుదూరి వెంకట్ రెడ్డి,రాజవరం మాజీ సర్పంచ్ పోలేపల్లి ఆంజనేయులు,కొట్టాల శ్రీను, సికె యూత్ అధ్యక్షులు బండిరమేష్,రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయుడు కెఎస్ఎన్ రాజు,పగడాల సైదులు యాదవ్, గుండ గాని కిరణ్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, మండలి శ్రీనివాస్ యాదవ్, మన్మధ రెడ్డి,శ్రీనివాస్ నాయక్, పెద్ద మామ మధు, ఇసుక మళ్ళీ, లింగాల రవి, శ్రీరాములు, తుడుం రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నందికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ ఆ దాసు నాగరాణి విక్రమ్



మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం తిరుమలగిరి ( సాగర్) మండలం, కొంపెల్లి గ్రామ వాస్తవ్యులు, పల్లె వెంకటేశ్వర్లు- వెంకటమ్మ , కుమారుడు, శ్రావణ్ కుమార్- అమూల్య, కళ్యాణ వేదిక, అల్వాల%ఇ% రోడ్డు, శ్రీ శుభము ఫంక్షన్ హాల్, వివాహ కార్యక్రమంలో పాల్గొని వధూవరులని ఆశీర్వదించటం జరిగినది.

## పెద్దవూర మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని ప్రారంభించనున్న నాగార్జునసాగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం





పెద్దవూర మండలం పెద్దవూరలో ఈరోజు అనగా 9- 6 -2025 సోమవారం నాగార్జునసాగర్ నియోజకవర్గం శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించనున్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కేతావతు శంకర్ నాయక్ మరియు మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగా రెడ్డి మరియు పెద్దవూర మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ విచ్చేసి విజయవంతం చేయాలని కోరుకుంటున్నాం.
పెద్దవూర మండలయాత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేపాకుల సాయి కుమార్ యాదవ్



## నూతన గృహప్రవేశంకు ముఖ్యఅతిథిగా హాజరైన టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు రమావత్ రవి

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గంనల్లగొండ జిల్లా: నాగార్జునసాగర్ నియోజకవర్గం.పెద్దవూర మండలం, కోమటికుంట తండా గ్రామ పరిధిలోని ఎర్రకుంటతండ కు చెందినటిఆర్ఎస్ పార్టీ తాజా మాజీ వార్డు మెంబర్ మూడావత్ హుస్సేన్ నాయక్ ఆహ్వానం మేరకు హైదరాబాదులోని తుర్గంజాల్యాల్ నందు నూతన గృహప్రవేశంకు హాజరై ఆశీర్వదించిన టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు రమావత్ రవి నాయక్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ బనావాత్ శంకర్ నాయక్, బాలాజీ నాయక్, కోటి నాయక్, దేవ్ సింగ్ నాయక్, బాసు నాయక్, మనీ నాయక్, మకట్లాల్ నాయక్, సందీప్ నాయక్, ముని నాయక్, రవి నాయక్, అర్జున్ నాయక్, సేవా నాయక్, రాజు నాయక్ రమేష్, రమేష్ నాయక్, దన్ సింగ్ నాయక్, దేవ్ సింగ్ నాయక్, లుచ్చా నాయక్, చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన

# - పొల్తి శంకర్ నాయక్

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం



పెద్దవూర మండల పరిధిలోని పొల్తి తండ గ్రామపంచాయతీ, తంగేళ్ల తండ గ్రామంలో కి చెందిన అన్నా వదినమ్మ బాణావత్ కోటేష్ నాయక్-శారద కుమారుడు అశోక్ వెడ్స్ సోనియా వివాహ వేడుకల్లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి మెమోరియల్ గిఫ్ట్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పొల్తి శంకర్ నాయక్ . కాంగ్రెస్ నాయకులు బాణావత్ శ్రీను నాయక్, ఆర్ఎంపీ డాక్టర్.ఆంగోతు సేవ నాయక్, దేగవత్ బిచ్య నాయక్, పొల్తి హరిలాల్ నాయక్, దేగవత్ పాండు నాయక్, పొల్తి రాంబాబు నాయక్, బాణావత్ శ్రీను నాయక్, దేగవత్ కిరణ్ నాయక్,పొల్తి జగన్ నాయక్, రామావత్ మెహన్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.